క్లుప్తంగా

కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యాదగిరి



యాదగిరికి నియామకపత్రం అందజేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ కొలుకొండ యాదగిరి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శుక్రవారం ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నియామకపత్రం అందజేశారు. అదే విధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా బండకొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి నియమితులయ్యారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రహత్‌ఖానం



బాధ్యతలు స్వీకరించిన ప్రిన్సిపాల్ రహత్‌ఖానంను సన్మానిస్తున్న అధ్యాపకులు

రామన్నపేట : మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ రహత్‌ఖానం శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆమె రామన్నపేటకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఆమెకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో డాక్టర్ బెల్లి యాదయ్య, ఏఓ మంజుర్‌జాఫ్రీ, బాలనర్సింహ, ధర్మపురి మధు, ఇందిర, రమాదేవి, శ్రీకాంత్, మక్లా, రమాదేవి, అనిత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటం దహనం



ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి చిత్రపటాన్ని దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : బీజేపీ ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినందుకు నిరసనగా శుక్రవారం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చందా మహేందర్‌గుప్తా, కార్యదర్శి పంచెద్దుల బలరాం, కౌన్సిలర్ రత్నపురం బలరాం, జనగాం కవితానర్సింహ్మాచారి, నల్లమాసు సుమ వెంకటేశ్వర్లు, బోర్ర రాకేష్, పుల్ల శివశంకర్, వైజయంతి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పులిగిల్ల గ్రామంలో శుక్రవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సంక్షేమ పథకాలు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మాత్రమే అందుతున్నాయని అన్నారు. అనంతరం మండలంలోని సంగం గ్రామంలో దళిత బంధు పథకం ప్రతి దళితుడికి అందించాలని సర్పంచ్ కీసర రామ్‌రెడ్డి ఇంటి ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో దుబ్బ భిక్షపతి, సంగం శంకరయ్య, తానేష్, బుచ్చయ్య, అనిల్ పాల్గొన్నారు.

డీసీసీబీ డైరెక్టర్‌గా మొగిలిపాక రాంచందర్



నియామకపత్రం అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక రాంచందర్ డీసీసీబీ డైరెక్టర్‌గా శుక్రవారం నియమితులయ్యారు. ఈ మేరకు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ఆయనకు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మొగిలిపాక రమేష్, బీఆర్‌ఎస్ మండల సెక్రటరీ ఆరె స్వామిగౌడ్, గద్దం దేవేందర్, మొగిలిపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సావిత్రి

మోత్కూరు : మున్సిపాలిటీలోని పలు రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పదో వార్డు కౌన్సిలర్ బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి, బీఆర్‌ఎస్ నాయకులు స్వామిరాయుడు, బీఆర్‌ఎస్‌కేవీ మున్సిపాలిటీ అధ్యక్షులు బందెల శ్రీను, కళ్యాణ్, మెంట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట రూరల్ : గ్రామాలభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. మండలంలో రూ.3కోట్ల 60లక్షల నిధులతో మహబూబ్‌పేట– బాపనగూడెం బీటీ రోడ్డుకు శంకుస్థాపన, వంగపల్లిలో రూ.5లక్షలతో కురుమ, గౌడ కమ్యూనిటీ హాళ్లకు, మర్రిగూడెంలో రూ.20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం, రూ.కోటి 50లక్షలతో చొల్లేరు నుంచి జమ్మాపూరం గ్రామానికి బీటీ రోడ్డు, రూ.8లక్షలతో బీసీ కమ్యూనిటీ హాల్, రూ.10లక్షలతో యూత్ బిల్డింగ్, రూ.20లక్షలతో పీహెచ్‌సీ కేంద్రానికి శుక్రవారం ఆమె శంకుస్థాపన చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. కేసీఆర్ పాలనలో గ్రామాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలంగాణలో అందుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, సర్పంచ్‌లు తోటకూరి బీరయ్య, కానుగు కవిత, ఆరె స్వరూప, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేపాక స్వామి, మదర్ డెయిరీ డైరెక్టర్ కందాల అలివేల, ఎంపీటీసీలు రేపాక మానిక, కొక్కలకొండ అరుణ, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరె రమేష్, గాజుల రఘుపతి, ప్రభాకర్, మల్లేష్, శ్రీనివాస్, విఘ్నేశ్వర్, జహంగీర్‌గౌడ్, కృష్ణస్వామి, రాజు, ఎండీ అజ్జు, రాజీవ్‌గౌడ్, అనిల్‌గౌడ్ పాల్గొన్నారు.

క్రీడా రంగానికి పెద్దపీట

రాష్ట్ర ప్రభుత్వం క్రీడా రంగానికి పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని వంగపల్లిలో స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేసి మాట్లాడారు. అనంతరం స్త్రీ శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు స్కూటీలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, జెడ్పీ వైస్‌చైర్మన్ బీకూనాయక్, ప్రాజెక్టు డైరెక్టర్ డీఆర్‌డీఏ నాగిరెడ్డి, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ముఖ్య కార్యనిర్వాహణాధికారి కృష్ణారెడ్డి, క్రీడల అధికారి ధనుంజనేయులు, ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట రూరల్ : వంగపల్లిలో స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



ఆలేరురూరల్ : గృహలక్ష్మి పత్రాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి

సబ్బండ వర్గాల అభివృద్ధికి కేసీఆర్ కృషి

ఆలేరురూరల్ : సబ్బండ వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేసి ఆమె మాట్లాడారు. దేశంలో ఏరాష్ట్రం కూడా రూ.2వేల ఆసరా పెన్షన్ అందించడం లేదన్నారు. రైల్వే అండర్‌పాస్ నిర్మాణంలో భాగంగా రైల్వేగేటు దగ్గర ఉన్న ఇళ్లు, దుకాణాల వారికి ఎలాంటి పట్టాలు లేకున్నా వారికి ఇళ్ల పట్టాలతో పాటు నష్టపరిహారం చెల్లించామన్నారు. ప్రతిపక్ష నాయకులు రాద్ధాంతం చేస్తూ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారే తప్పా.. సమస్యలను ఎలా పరిష్కరించుకుందామనే ఆలోచన లేదన్నారు. ఆలేరు ప్రజలు ఎమ్మెల్యేగా మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవీవెంకటేష్, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ మొత్కుపల్లి జ్యోతిప్రవీణ్, వైస్ చైర్మన్ పోరెడ్డి శ్రీనివాస్, కౌన్సిలర్లు బేతి రాములు, దాసి నాగలక్ష్మిసంతోష్, నర్సింహులు, మోర్తాల సునీత, జూకంటి శ్రీకాంత్, సర్పంచ్‌లు, లక్ష్మిప్రసాద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పుట్ట మల్లేషం, అడెపు బాలస్వామి, పత్తి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి జలాలతో సస్యశ్యామలం చేస్తా

● ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి బునాదిగాని కాల్వ ద్వారా గోదావరి జలాలు పారించి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలను సస్యశ్యామలం చేస్తానని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని దత్తప్పగూడెంలో ఆయిల్‌ఫెడ్ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన గ్రామీణ పశువైద్య ఉపకేంద్రం భవనాన్ని, ఎస్సీకాలనీలో రూ.10లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని కూరాకుల హరిప్రసాద్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌ఫెడ్, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 50ఎకరాలలో రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి పామాయిల్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన బస్వాపూర్ రిజర్వాయర్ ద్వారా బునాదిగాని కాల్వలో గోదావరి జలాలు పారించి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలకు సాగు నీరు తెస్తానని, ఇదే తన చివరి ధ్యేయమని అన్నారు. అనంతరం రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రైతులు ఆయిల్ పామ్ సాగు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, ప్రభుత్వ చీఫ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఓఎస్‌డీ కె.విద్యాసాగర్, జిల్లా ఉద్యాన అధికారి అన్నపూర్ణ, జిల్లా పశు వైద్యాధికారి కృష్ణ, ఆలేరు ఏడీఏ వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్‌రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనర్సింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కె.అశోక్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి, ఏఓ స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, ఆయిల్‌ఫెడ్ సూపర్‌వైజర్ మమత తదితరులు పాల్గొన్నారు.



దత్తప్పగూడెంలో గ్రామీణ పశు వైద్యకేంద్రం భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

అడ్డగూడూరు : బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా రూ.9లక్షల 50వేలతో నిర్మించిన ఎస్సీ కమూనిటీహాల్ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, సర్పంచ్ బాలెంల త్రివేణి, పీఏసీఎస్ చైర్మన్ పోన్నాల వెంకటేశ్వర్లు, మార్కెట్ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, పాశం విష్ణువర్ధన్‌రావు, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ చంద్రమౌళి, పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, పూలపల్లి జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

భువనగిరి : జిల్లాకు మంజూరైన ప్రభుత్వ మెడికల్ కళాశాలను జిల్లా కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ భువనగిరి డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ వద్ద చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా ఫోరం సభ్యులు మాట్లాడుతూ.. నిరసన దీక్ష చేస్తున్న వారిపై అధికార పార్టీకి చెందిన వారు అనవసరమైన వ్యాఖ్యలు చేస్తే సహించేదిలేదన్నారు. దీక్షలో సభ్యులు దేవరకొండ నర్సింహాచారి, కొత్త నర్సింహాస్వామి, అఖిలపక్షం నాయకులు సుర్వి శ్రీనివాస్, పూస శ్రీనివాస్, కానుకుంట్ల రమేష్, రాముచారి, కోళ్ల సుధాకర్, దుర్గప్రసాద్, బాలకిషన్ పాల్గొన్నారు.

మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం

ఆలేరురూరల్ : తెలంగాణలో మరోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని మాజీ జెడ్పీటీసీ బొట్ల పరమేష్ అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో రైతులకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ చెబుతున్న మాయ మాటలు ప్రజలు నమ్మరని, నియోజకవర్గంలో గొంగిడి సునీత అత్యధిక మెజార్టీతో మరోసారి విజయం సాదిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన వెంట బిజిని మధు, సరాబు సంతోష్, మల్లేషం, తదితరులు ఉన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట



రామన్నపేట : కక్కిరేణిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ జ్యోతి

చౌటుప్పల్ : మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, దండుమల్కాపురం సర్పంచ్ ఎలువర్తి యాదగిరి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు, దండుమల్కాపురం గ్రామంలో శుక్రవారం బతుకమ్మ చీరలను వేర్వేరుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో కౌన్సిలర్ ఎండీ.బాబాషరీఫ్, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, వార్డు సభ్యులు గుండ్ల మంగ, పీసరి రేఖ, చిట్టంపల్లి సాయికిరణ్, దొడి సునీత, మహంకాళి మీనమ్మ, షేక్ సల్మాబి, సందగళ్ల కృష్ణ, తదితరులు ఉన్నారు.

రామన్నపేట : పేదల సంతోషమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని కక్కిరేణి, పల్లివాడ, మునిపంపుల, బోగారం గ్రామాల్లో ఆమె బతుకమ్మ చీరలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పిట్ట కృష్ణారెడ్డి, అంతటి పద్మ, యాదాసు కవిత, కడమంచి సంధ్య, ఎంపీటీసీ గాదె పారిజాత, గోగు పద్మ, కార్యదర్శులు, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మూడో రోజు కొనసాగింది. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు జన్నాయికోడె నగేష్, ఉప్పలయ్య యాదవ్, రమేష్‌గౌడ్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని గంగాపురం గ్రామంలో శుక్రవారం గ్రామ సర్పంచ్ దార సైదులు మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాలి మంజుల, వార్డు సభ్యులు, వీబీకేలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి

చౌటుప్పల్ : యువత క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో క్రీడాకారులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనయుడు శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చిన క్రికెట్ కిట్లను వారు పంపిణీ చేసి మాట్లాడారు. చదువు ఎంత ప్రధాన్యమో క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం క్రీడలు, క్రీడా ప్రాంగణాలకు ప్రాధాన్యం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎం.దయాకరాచారి, మాజీ మార్కెట్ డైరెక్టర్ సుర్కంటి నవీన్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆలె నాగరాజు, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణబాలకృష్ణ, నాయకులు కొయ్యడ శేఖర్, శ్రీనివాస్‌చారి ఉన్నారు.



క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తుర్కపల్లి : మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మండల కేంద్రంలోని పంపుహౌస్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వంటా వార్పు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. మిషన్ భగీరథలో 7సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.10వేల లోపే ఇస్తున్నారని, ప్రభుత్వం తక్షణమే జీఓ 60ప్రకారం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పోతరాజు జహంగీర్, కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేశం, ఉపాధ్యక్షుడు బాలరాజు, సంపత్, కుమార్‌స్వామి, ప్రసాద్, సిద్దయ్య, సత్యనారాయణ, శ్రీకాంత్, ఆశోక్, శ్రీనివాస్, బాబు, రాజు, సురేశ్, చంద్రమౌళి, మహేశ్, తదితరులు ఉన్నారు.



పంప్‌హౌస్ వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలి

వలిగొండ : అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందజేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అర్హులైన వారికి బీసీ, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథంలో ఇళ్లు, దళిత బంధు ఇవ్వడంలో విఫలమైందన్నారు. కార్యక్రమంలో కంకల కృష్ణయ్య, బోళ్ల శ్రీనివాస్, ఉలిపె మల్లేషం, పబ్బు సురేందర్, మైసొల్ల లక్ష్మీనర్సు, మారగొని నరసింహ, గంజి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల ధర్నా

సంస్థాన్ నారాయణపురం : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం సమస్యలపై తహసీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దోనూరి నర్సిరెడ్డి, కొంగరి మారయ్య, సంఘం మండల అధ్యక్షురాలు చింతకింది చంద్రమ్మ, ఎర్రోళ్ల అమృత, సుగణమ్మ, ఉస్మాన్, పద్మ, ఎల్లమ్మ, వనజాత, రాజేశ్వరి, రాములమ్మ, గౌతమి, మంజుల, మల్లమ్మ, జాకి తదితరులున్నారు.

కేసీఆర్ పాలనలో ప్రతీ వర్గానికి మేలు

● ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : కేసీఆర్ పాలనలో ప్రతీ సామాజిక వర్గానికి మేలు జరిగిందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో రూ.30లక్షలతో నిర్మించే పద్మశాలీ భవనానికి, రూ.20లక్షలతో నిర్మించే అంబేడ్కర్ భవనానికి, రూ.20లక్షలతో నిర్మించే కామన్ కమ్యూనిటీహాలు, రూ.15లక్షలతో నిర్మించే గౌడ సంఘం భవనం, రూ.20లక్షలతో నిర్మించే హెల్త్ సబ్‌సెంటర్, రూ.15లక్షలతో వివిధ కాలనీల్లో నిర్మించే సీసీరోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం పలు వార్డుల్లో పర్యటించి మాట్లాడారు. కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలతో రైతులు, కూలీలు, అన్నిరకాల చేతి వృత్తిదారులకు ప్రయోజనం చేకూరిందన్నారు. వరంగల్‌లో 16న జరిగే బహిరంగ సభలో ప్రతిపక్షాలకు దిమ్మదిరిగే విధంగా కొత్త పథకాలను సీఎం ప్రకటిస్తారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, సర్పంచ్‌లు గుత్తా నర్సిరెడ్డి, ఎడ్ల మహేందర్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, పిట్ట కృష్ణారెడ్డి, ఉప్పు ప్రకాష్, కోళ్ల స్వామి, రేఖ యాదయ్య ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వేమవరపు సుధీర్‌బాబు, ఎండీ ఆమేర్, ఉపసర్పంచ్ కోళ్ల కిషన్, నాయకులు మందడి ఉదయ్‌రెడ్డి, పున్న జగన్మోహన్, పోతరాజు సాయి, బందెల రాములు, నీల దయాకర్, తదితరులు పాల్గొన్నారు.



రెడ్డి సంక్షేమ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

పేదల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

వలిగొండ : పేదల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు పేద ప్రజలను పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాల్లోని పేద ప్రజలకు సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని అన్నారు. అనంతరం మండలంలోని ముద్దాపురం గ్రామానికి వివిధ పార్టీల కార్యకర్తలు స్థానికంగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అనంతరం ముద్దాపురం స్టేజి నుంచి ముద్దాపురం వరకు రూ.2కోట్ల 30లక్షలతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాధరాజు ఉమా బాలనర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్‌రెడ్డి, చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి, చిట్టెడి జనార్దన్‌రెడ్డి, పనుమటి మమతా నరేందర్‌రెడ్డి, సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఎంపీటీసీలు పలుసం రమేష్, కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, తుమ్మల వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఎంపీఓ కేదారీశ్వర్, సురకంటి వెంకట్‌రెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి పెనుమతి మమతానరేందర్‌రెడ్డి, రమేష్, ఉప్పల్‌రెడ్డి, రామ్‌రెడ్డి, సత్తిరెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



ముద్దాపురంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

మండలంలోని గొల్లపల్లికి చెందిన రడపాక శంకరయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.2లక్షల 50వేల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గూడూరు శివరెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ గూడూరు శ్రీధర్‌రెడ్డి, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వీడాలి



యాదగిరిగుట్ట : భిక్షాటన చేస్తున్న ఆశా వర్కర్లు

యాదగిరిగుట్ట : ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నరసింహులు అన్నారు. 12రోజులుగా ఆశా వర్కర్లు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలో వారు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ జీతాలు రూ.18వేలు ఇవ్వాలన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కూడా ఆశా వర్కర్లు కీలకమైన భూమిక పోషించి సేవలు చేశారన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ముక్కెర్ల వెంకటమ్మ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బబ్బూరి పోశెట్టి, ఆశా వర్కర్ల యూనియన్ మండల కమిటీ అధ్యక్షురాలు తంగడపల్లి అండాలు, ఉపాధ్యక్షులు మంద మంజుల, కార్యదర్శి బలం శోభ తదితరులున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలి

భువనగిరి రూరల్ : ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరి నశించాలని ఆశా వర్కర్ల జిల్లా కార్యదర్శి కసగుని లలిత అన్నారు. సమ్మెలో భాగంగా శుక్రవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా మండలాల ఆశా వర్కర్లు పాల్గొన్నారు

వినాయక లడ్డూ వేలం రూ.1.50లక్షలు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని శాంతినగర్‌లో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడిని గురువారం రాత్రి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వినాయక లడ్డూను వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో పోతిరెడ్డిపల్లి గ్రామసర్పంచ్ గసగాని మాధవి-మల్లేశంగౌడ్ దంపతులు రూ.1.50లక్షలకు వేలంలో స్వంతం చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం

ఆత్మకూరు(ఎం) : మండలంలో పనిచేస్తూ ఇటీవల జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు పొందిన ఎస్సీ హాస్టల్ వార్డెర్ దీరావత్ రాజాలుబాయి, కప్రాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మర్రి జయశ్రీని శుక్రవారం స్థానికంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆడెపు అండాలు, ఆర్ఐ యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

రేషన్‌దుకాణం ప్రారంభం

తుర్కపల్లి : మండలంలోని మోతీరాంతండా పరిధిలో గల గోగులగుట్టతండాలో శుక్రవారం ఎంపీపీ భూక్య సుశీలరవీందర్‌నాయక్, జెడ్పీ వైస్‌చైర్మన్ బీకునాయక్ రేషన్‌దుకాణం సబ్‌సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బిచ్చు నాయక్, తహసీల్దార్ దేశ్యానాయక్, ఎంపీటీసీ రాజేశ్‌నాయక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో పరిపాలన అధికారి జగన్‌కు వినతిపత్రం అందజేశారు.

పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం స్థానిక సర్పంచ్ మరిపల్లి యాదయ్య శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, రైతు కోఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సింహారెడ్డి, వీరయ్య, రిటైర్డ్ ఎంఈఓ బి.యాదిరెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

ఆత్మకూరు(ఎం) : తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొరటికల్‌లో నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సర్పంచ్ కోల సత్తయ్య, సైదులు, సుంచు నాగరాజు, పెండెం పురుషోత్తం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి

మోత్కూరు : గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులతో పాటు దోమల నివారణ ఫాగింగ్, బ్లీచింగ్ చల్లే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

కూలీలకు పని కల్పించాలి

భువనగిరిరూరల్ : గ్రామాల్లో కూలీలకు పని కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి దయ్యాల నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముస్తాలపల్లిలో ఏర్పాటు చేసిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలి

భువనగిరి టౌన్ : గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి, నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాదిగా గొల్ల కురుమలు తరలిరావాలని గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దయ్యాల నర్సింహ, మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య నాయకులు సమావేశంలో వారు మాట్లాడారు.

సమాచార హక్కు చట్టం ప్రచార సమితి అధ్యక్షుడిగా దానయ్య

భూదాన్‌పోచంపల్లి : పట్టణానికి చెందిన కుక్క దానయ్య సమాచార హక్కు చట్టం ప్రచార సమితి చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడిగా నియామితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఏర్పుల శ్రీనివాస్ శుక్రవారం నియామకపత్రం అందజేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

అడ్డగూడూరు : మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి స్థానిక ఎంపీటీసీ పెండెల భారతమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కడారి రమేష్, మల్లేష్, సందీప్‌రెడ్డి, లింగమల్లు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ 'యూత్ జూడో బూత్ జోడో'

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో యూత్ జూడో బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ యువజన నాయకులు ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కారుపోతుల వెంకన్నగౌడ్, నిమ్మల శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో సర్పంచ్ చేరిక

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కడిల బావితండా గ్రామ బీజేపీ పార్టీకి చెందిన సర్పంచ్ కాట్రోత్ శ్రీను శుక్రవారం మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవిత విద్యాసాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా శ్రీనుకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోని ఆహ్వానించారు.

బాలుడు అదృశ్యం

భువనగిరి క్రైం: బాలుడు అదృశ్యమైన సంఘటన భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పిన్నపురాల్ల కిష్టయ్య కుమారుడు రాజు టేకులసోమారం ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం కుమారుడిని నాగిరెడ్డిపల్లి స్టేజీ వద్దకు తీసుకురాగా రాజు స్కూల్‌కి వెళ్లనని మారాం చేస్తూ రోడ్డు మీదకు వెళ్లాడు. మళ్లీ తిరిగిరాలేదు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు.

కడమంచి వస్తాద్‌కు సన్మానం

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామ మాజీ సర్పంచ్ కడమంచి వస్తాద్‌ను శుక్రవారం మండల దళిత సంఘం నాయకులు సన్మానించారు. ఆయన బేడ బుడగ జంగాల హక్కుల దండు జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గోపాల్‌దాస్ భిక్షం, గోవర్ధన్, మెంట సురేష్, పరశురాములు, తదితరులు ఉన్నారు.